

# పక్క గది ఖాళీ అయింది

పార్వతమ్మ రావడం కామాక్షమ్మ గమనించ నట్టే నటించింది. తలొంచుకుని ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు పాడుతునే వత్తులు చేస్తోంది. మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఎండ చుర్రుమంటోంది. వీధంతా నిశ్శబ్దంగా వుంది. అప్పుడప్పుడు యెదురింటి వేపచెట్టు మీద కాకి ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తోంది. తమ ఇంటి మెట్లెక్కి వస్తున్న పార్వతమ్మని క్రీగంట చూసి, హేళనగా నవ్వుకుంది కామాక్షమ్మ. ఎందు కొస్తోందో ముందే తెలుసు తనకి.

"వత్తులు చేస్తున్నావా కామాక్షీ" పార్వతమ్మ పలకరింపుకి అప్పుడే తిరిగి చూసినట్టు గభాలున తలెత్తింది కామాక్షమ్మ.

"నువ్వా....రా...రా.... ఏవిటింత ఎండన వచ్చావ్?"

"అబ్బే! ఏం లేదు. పనంతా అయింది. నిద్రపోదావంటే ఓ పట్టాన నిద్రరాలేదు. సరే! పిల్లవొచ్చే వేళకి వెళ్ళచ్చు. కాసేపు సీతో కబుర్లేసుకుందామని...." అంటూ తనూ ొంత ప్రత్తి చేతిలోకి తీసుకుని నలపడం ుదలెట్టింది.

'వెధవ గడుసుదనం' వళ్ళు మండింది ామాక్షికి.

"వంటేం చేశావే?" ఆవులిస్తూ అడి ంది.

"తోటకూరా స్తేనూ పొద్దున్న....చాన్నా యిందికదాని పులుసు పెట్టాను. పిల్లల ాతో యిష్టమనుకో వదినా! ఇంక కూర, ర ఏం వద్దులే ఇదే తినేస్తామని ఏం చెయ్య చ్చారు కాదింక."

"ఎంత నేర్పుగా మాట్లాడగలవే నా తల్లీ! జూ కూరలు చేసి పెట్టే తాహతు లేదని ప్పుకోవు." ఏనాడూ మాటల్లో తన బీద నం ఒప్పుకోని పార్వతమ్మ మీద కామా మ్మకి కాస్తంత వళ్ళ మంట!

కామాక్షమ్మ పరిస్థితి ఇంచుమించుగా ాంటిదే. అయినా మరీ బొత్తిగా తిండికి ంహం వాచే స్థితిలో లేదు. తాతల్నాటి ంత యిల్లు ఉంది. చిన్న డాబా. డా రూపాయలకి, పార్వతమ్మ వుండేది. రెండు మీదే ఓ చిన్న గది వేసి అద్దెకిస్తారు. ఎళ్ళై గదుల అద్దె కొంప. ఆరుగురు పిల్లలు. కామాక్షమ్మది రెండు గదులే అయినా సొంత కొంప. ఆవిడకీ అయిదుగురు పిల్లలున్నా, పెద్దపిల్ల దానికి పెళ్ళిచేసి పంపింది. దానాదీనా తను పార్వతమ్మ కంటె కాస్త మంచి పొజి షన్‌లోనే వున్నాననుకొని తృప్తిపడుతూ వుండడమే కాక రవంత గర్వపడుతూ కూడా వుంటుంది.

అదీ, ఇదీ మాట్లాడుతూ పావు గంట గడిపాక, యాథాలాపంగా అడిగినట్లు అడి గింది పార్వతమ్మ.

"మేడమీద గదికి మళ్ళీ ఎవరో వచ్చి నట్టున్నారు?" అని.

'ఇంతసేపూ ముంత దాచటమెందుకో?' కామాక్షి గొణుక్కుని, "ఆ వచ్చాడు" అని వూరుకుంది.

"ఊ....హూ ... మనవాళ్ళేనా?" కుతూ హలాన్ని సాధ్యమైనంతవరకూ దాచుకొంటూ అడిగింది పార్వతమ్మ.

అదోలా నవ్వుతూ అంది కామాక్షి. "ఆ! మనవాళ్ళే. మీ శాఖ వాడేన్ట కూడాను."

"ఆ!" పార్వతమ్మ ముఖంలో ఆశా కిరణాలు తళుక్కున మెరిశాయి.

"ఎక్కడేమిటి ఉద్యోగం? చదువా, ఉద్యో గమా యింతకీ" ఉత్సాహంగా అడిగింది చేస్తున్న వత్తులు పళ్ళెంలో పెట్టి.

కామాక్షికి కవ్వించాలనిపించింది. నవ్వుతూ సరదాగా అడుగుతున్నట్టే, "ఏం? మీ లక్ష్మికి గాని చూస్తావేంటి సంబంధం?"

ఆమె మాటలోని వెటకారాన్ని గమనించి చివుక్కుమన్నా, పట్టించుకోకుండా అంది పార్వతమ్మ.

"దేవుడు దయదల్చ వద్దా? అనుకున్న వన్నీ అనుకున్నట్టు జరుగుతాయా? ఆశపడ్డం మానవస్వభావం. అంతే!"

పార్వతమ్మ కంఠంలోని బరువుకి. కామాక్షి అప్రయత్నంగానే తలూపి ఆ మాటలతో నూటికి నూరుపాళ్ళు ఏకీభవి స్తున్నట్టు సూచించింది. ధోరణి వదిలి, పార్వతమ్మని చూస్తూ, కొంత స్నేహపూర్వకం గానే అంది. "ఏం పిల్లలో, ఏం పెళ్ళిళ్లో బెద్దూ పార్వతమ్మా! యెన్ని సంబంధాలని. ఒకటా. రెండా? మా పెద్దదాని పెళ్ళి ఎలా చేశానో ఏమో ఓ భారం వదిలింది. ఇంక సరసు, సుమతి వున్నారు. వచ్చే ఆదాయం తిండికే చాలదా? ఇటు ఈ ఆడ పిల్లలు అటు చదువూ లేక ఇటు పెళ్ళీ లేక

గోళ్ల గిల్లుకుంటూ, బుర్ర పాడుచే కుంటూ కూర్చున్నారు. ఎప్పటి క్కుదు తుందో ఏమో!"

పార్వతమ్మ ముఖంలో దిగులు అలుము కుంది. లక్ష్మి, తరవాత సత్యవతి తరవాత మంగ, ముగ్గురున్నారు. తనకిం బెన్త్ పాసయి ఇంట్లో కూర్చున్నారు పిల్లలిద్దరూ.

"ఇంతకీ పిల్లవాడికి ఉద్యోగమ " మేడ మీద అద్దెకొచ్చిన పిల్లవాడు కిరణం పార్వతమ్మకి.

"ఆ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట ఏదో ఉద్యోగంట."

"కుర్రాడు బుద్ధిమంతుడేనా?"

"బాగుంది. మొన్న పొద్దున దిగాడు. అప్పుడే ఏం తెలుస్తాయి గు గణాలు. అయినా అబ్బాయిని చూస్తే మహా నిమ్మద దస్తుడిలా వున్నాడు. మాటా పలుక లేదెక్కడాను. అడిగినదానికి సమాధాన చెప్పి, తలొంచుకుని వెళ్లిపోవడమే."

పార్వతమ్మ మనసులో ఆశల పూయ లు పూగటం మొదలెట్టాయి నెమ గా.

"విన్నారా? కామాక్షమ్మ యిం అద్దెకొచ్చాడు. మన శాకేట. అదేదో అగ్రికల్చ రాఫీసులో ఉద్యోగంట."

ఆఫీసునుంచి వచ్చి గుమ్మంలో అడుగు పెట్టగానే మంచినీళ్లతో పాటు వ విగంధం లాంటి వార్త కూడా అందించిం పార్వతమ్మ కుటుంబయ్యకి. అతగాడికి రోజూ కంటె చల్లగా వున్నాయనిపించింది కామాక్షి చెప్పిన వివరాలు ఆనందంగా చె ందిమళ్లీ మళ్లీ. "అన్నిటి కంటె ముఖ్యం ళ్లు మన శాఖ. కామాక్షమ్మ పోటీ లేదు." ని ఆమె అనందానికి కుటుంబయ్య చిన్న పు ముక్క అడ్డువేశాడు. "ఆ ఈ రోజుల్లో బంధాలు కుదరక పస్తుంటే ఇంకా శాఖ పట్టుకు వెళ్ళాడతారేంటి. వాళ్ళ సరసుకి కి వెతికి విసిగిపోయాడు పరంధామయ్య. మన కుల మైతే చాలు, శాఖ మారినా సేస్తాడు" పార్వతమ్మ గుండెల్లో రాయి పడింది. 'అయితే కిందటిసారిలా ఈసారీ టీ తప్ప దన్నమాట. క్రిందటేడు గది ఖాళీ వెళ్ళిన అబ్బాయి కామాక్షమ్మ శాఖే. తన మాత్రం ఇంక ఆ శంక పెట్టుకోదల్చుకోలేద అందుకే వున్నంతలో చక్కగా అలంకరి తను లక్ష్మిని వాళ్ళింటికి పంపేది. సరసుతో స్నేహం చెయ్యమని ప్రోత్సహిం . కామాక్షమ్మ రుసరుసలాడేది కాదు! కాఫీ యిచ్చి రమ్మనీ, గడిదగుడ్డు యిచ్చి రమ్మనీ మేడ మీదకి సరసుని అస్తమానూ పంపటమే. పండగలకీ, పబ్బాలకీ యింట్లోనే భోజనం అతగాడికి. తనూ తక్కువ ప్రయత్నం చెయ్య లేదు. అప్పుడప్పుడు అలా వెళ్ళినట్లు వెళ్ళి ఆ అబ్బాయిని పలకరించేది. లక్ష్మి, సరసుకంటె అందగత్తె. ఆ ధైర్యంతోనే, తన ప్రయత్నాలు తను చేసింది. కాని ఏం లాభం? బోలెడు కట్నమిచ్చి ఎవరో పిల్లనిచ్చారా పిల్లాడికి. చల్లగా తనకోటి కామాక్షికోటి శుభలేఖ లిచ్చి గది ఖాళీచేసి వెళ్ళాడా అబ్బాయి. తామిద్దరూ పెంచుకున్న వూహలు ఆశలు అన్నీకూడా ఖాళీ అయ్యాయి. "ఇంకా నయం, వయసొచ్చిన పిల్లల్ని అలా అతగాడితో చనువు పెంచుకోనిచ్చాం. మరేం అభాసు చెయ్యకుండాపోయాడు. అదే పది వేలు" అని తృప్తిపడి వూరుకున్నాం. ఆవేళ లక్ష్మి, సరసు ఇద్దరూ రహస్యంగా ఏడ్చుకోటం కనిపెట్టలేదూ తను.

"ఏవిటే అలా కూచుండి పోయావు? కామాక్షి పోటీ అనేసరికి బెంగగా వుందా? అయినా ఎవరికెలా రాసుంటే అలా. దానికేం చేస్తాం. అయినా ఇదో భాగోతమైపోయింది మన రెండిళ్ళకీను. కామాక్షి మేడగది పెళ్ళి కాని కుర్రాళ్ళ కివ్వడం, ఆ పట్నా మీరిద్దరూ తెగ పోటీలు పడ్డం. ఆ కుర్ర వెధవగాళ్ళేమో శుభలేఖలు మీ చేతుల్లో పెట్టి తుర్రుమనడం, మీరు బేల ముఖాలేయడం. ఒకటా రెండా, అయిదు కేసు లిలా ఫెయిలయ్యాయి. ప్చ్! ఏవిటో మన బతుకులూ, మనవూ...."

కుటుంబయ్య లుంగి, కట్టుకుని, పైమీద తువ్వాలు తీసుకొని వీధి గుమ్మంలోకి నడిచాడు. గుమ్మంలో కాసేపు నిలబడి అటు, ఇటు చూశాడు. ఆ తర్వాత అతని కాళ్ళు కామాక్షమ్మ యింటివేపు నడిచాయి. అంతా గమనిస్తున్న పార్వతమ్మ చెమర్చిన కళ్ళతో. పెదాలమీద చిరునవ్వుతో గొణుక్కుంది, "ఈ ఆశే లేకపోతే అందరం ఏనాడో ఉరేసుకునే వాళ్ళం గాదూ...."

* * *

కుటుంబయ్య మాట నిజమే అయింది. ఆ రాత్రి పార్వతమ్మను గురించి చెప్తూ కామాక్షి అంది భర్తతో. "ఇంకా శాఖలు అవీ అంటూ కూచోకండి. మన కులమైతే అంతే చాలు."

మర్నాడు ఆదివారం. పరంధామయ్య మేడమీది గది కెళ్ళాడు పొద్దున్నే. వినయంగా లేచి నించున్నాడా యువకుడు. పార్వతమ్మ, కామాక్షమ్మల ప్రత్యక్ష దైవం. లక్ష్మి, సరసుల కలల రాకుమారుడు. కుటుంబయ్య, పరంధామయ్యలకి తరువాతదశమ గ్రహంగా మారబోయినా, ప్రస్తుతం విష్ణుమూర్తి అవ








తారం.

"అబ్బాయ్! ప్రకాశం! ఈ పూట హోటల్‌కేం వెళతావుగాని, మా యింటిలో భోం చెయ్యి...."

"అబ్బెబ్బె ఎందు...."

ప్రకాశాన్ని మొహమాట పడనివ్వలేదు పరంధామయ్య. మధ్యలోనే అందుకొన్నాడు. "మాంఛివాడివే? మా యింటిలో అద్దికుంటున్నా, మాలో ఒకడివే." అని నాంది పలికి, "అమ్మాయ్! కాఫీ పట్రా అబ్బాయికి" అని క్రిందకో కేకెట్టాడు. మరో పావుగంటకి సరసుతోపాటు మెట్లెక్కుతున్న కుటుంబయ్య కూతురు లక్ష్మిని చూసి గతుక్కుమన్నాడు.

ప్రసన్నత మాయమై పోయింది. "ఏవిటమ్మా, ఇంత పొద్దున్నే పెత్తనానికొచ్చావ్!" సరసుని కాఫీ కప్పు ప్రకాశానికివ్వమన్నట్టుగా సౌజ్ఞ చేస్తూ, లక్ష్మిని ప్రశ్నిస్తూ, గది గుమ్మాని కవతలే ఆపాడు. లక్ష్మి చూపులు సరసు వెంటే గదిలోకి పరుగుతీశాయి. పరంధామయ్య ప్రశ్నకి జవాబుగా గొణిగింది. "అమ్మ, కాపిని ఆవాలు తెమ్మంటేనూ...."

"ఆవాలు మేడమీద గదిలోవున్నాయా?" పరంధామయ్య మనసులోనే విసుక్కున్నాడు. 'సరసుకంటే ఓ ఛాయ ఎక్కువ, ముక్కు, మొహం తీరుగా తీర్చిదిద్దినట్లుంటాయి. సరసు పక్కన నిలబెడితే పైచేయిగా వుంటుంది. అయినా కామాక్షి దీన్నిపైకెందుకుపంపిందో?' ఇంతలోనే కామాక్షి కంఠం వినిపించింది.

"లక్ష్మి! నువ్వెక్కడికే వెళ్ళావు! ఇవిగో ఆవాలు. పట్టుకెళ్ళియ్యి. అవతల మీ అమ్మ వంటకోసం కంగారుపడుతుంటే తాత్సారం చేస్తావేం ఇక్కడేనూ...."

మందలింపు వెనకాతలి అసహనాన్ని మరి పట్టించుకోదల్చుకోలేదు లక్ష్మి. 'హీరో శోభన బాబులా వున్నాడు' శరీరం మెట్లు దిగింది. మనసు వూహల్లో కెగిరింది.

* * *

రెండు పార్టీల మధ్యన పోటీ తీవ్రమవుతోంది. ఏదో వంకన లక్ష్మి రాక మానదు. రావద్దని చెప్పలేదు కామాక్షమ్మ. కాఫీ, టిఫిన్లు పుస్తకాలు ఏదో వంకన మేడ గదికి లక్ష్మి, సరసు వెళ్తూనే వుంటారు. వారిద్దరి మధ్య పోటీ లేకపోవడమే తమాషా. "ఇంటి మీద అప్పు తెచ్చైనా, ఓ అయిదు వేలివ్వగలడు నాన్న. ఈ రోజుల్లో కట్నానికి లొంగని వాడెవడు? పాసం! లక్ష్మి, ఏగానీ కట్నమివ్వగలదా?" సరసు జాలిపడుతుంది లక్ష్మిమీద. తనో రాకుమారి, లక్ష్మి ఓ చెలికత్తె.

ప్రకాశంతో మాటలు పెంచడానికి లక్ష్మి సాయం అవసరం.

"కాస్తో కూస్తో డబ్బున్నా, తన అందం సరసుకి లేదు. అమ్మ చెప్పినట్టు ఈ అందం చూసే తన్ని కోరి వస్తాడు మొగుడు" లక్ష్మి ఆత్మవిశ్వాసం అది. అందువల్ల వంటరిగా ప్రకాశంతో సమావేశాలదాకా ఒకరి సహాయం ఒకరికి అవసరం.

* * *

నెల్లాళ్ళు గడిచాయి. ఆఫీసునుంచి యింటికొస్తున్న ప్రకాశాన్ని దారిలోనే పట్టేడు కుటుంబయ్య, "ఇవాళ మా ఇంట్లో భోజనం చెయ్యాలయ్యా! మనమూ మనమూ ఒక శాఖ" అంటూ ప్రారంభించి తనింట్లోకి లాక్కెళ్ళాడు కుబుర్లు చెప్తూనే. రెండిళ్ళవతలే కనక యీ కపటనాటకం కామాక్షమ్మ కళ్ళ పడనే పడింది. "ఔరా! "ఎంత సిగ్గులేదూ! దారి కడ్డంకొట్టి మరీ లాక్కెళతాడూ...." భగ్గు మందావిడకి. ప్రయత్నాలు తీవ్రంచేస్తే గాని లాభం లేదన్న నిర్ణయాని కొచ్చింది. మర్నాడు పొద్దున్న యెనిమిది గంటలకి మేడెక్కి, డాబామీద వడియాలు ఎండబెడుతూ, "నిన్న పార్వతమ్మగారింట్లో భోంచేశావా బాబూ" అనడిగింది యధాలాపంగా.

"ఔనండీ! కుటుంబయ్యగారో పట్టాన వదల...."

"ఓ యబ్బో! భలే కిలాడీలులే. ఆ పిల్ల లక్ష్మి మాత్రం. ఇంతకు ముందు ఈ గదిలోనే అద్దెకుండేవాడు సుబ్బారావని. ఏం పని చెప్పు ఆ పిల్లకి? అస్తమానూ సరసు పేరు చెప్పి, ఇక్కడ తిష్ఠవేసేది. అయినా, నా కెందుగ్గాని, చెప్తున్నానసలు. మనుషుల్లో ఎన్నో రకాలు మరీ...."

'అద్దంలో పట్టినట్టు, వారివారి వుద్దేశ్యాలు అర్ధమౌతూనే వున్నాయి' ప్రకాశం ముఖం మ్లానమైంది.

'నిన్న యించుమించుగా పార్వతమ్మ గారూ యిలాగే మాట్లాడింది" ఇక లాభం లేదు. ఈ నాటకానికి స్వస్తి చెప్పాలి.

* * *

ఆఫీస్ కాంటీన్‌లో కాఫీ తాగుతూ "రంగారావ్, ఈ వూరు మొత్తంలో ఆ గది తప్ప మరేమీ దొరకదనే అంటావా?" ఆతృతగా ప్రశ్నించాడు ప్రకాశం.

"ఏం ఏం! ఏ మొచ్చింది? మధ్య తరగతి తండ్రులు చెరో చెవీ పట్టుకుని పిండేస్తున్నారా? అందాల బొమ్మల అలంకారాలకి, తళుకు బెళుకులకీ రెండు కళ్ళూ చాలటంలేదా? పార్వతమ్మ, కామాక్షమ్మల పిండివంటలు తిండానికి ఒక నోరు చాలటంలేదా?"

"అంతా తెలిసే నన్నా రూములో దింపావన్న మాట?"

"నీ తోడు. మరే రూమూ దొరక్క. ఈ వూళ్లో వున్న రెండు హోటళ్ళమీద నీకు మంచి అభిప్రాయంలేదు. మీరెక్కడుంటావ్! అందుకనే....ఇంకొక్క మూడు నెలలేగదా! భరించు. అయినా అంత మంచి కాలక్షేపం విందు వదిలేసి పోతానంటావేంటోయ్! ఎలా యెంజాయ్ చేసినా మూడు నెలలేగా." ఎవరో పిలవటంతో రంగారావు లేచి అటు వెళ్లాడు.

"కాలక్షేపమా! ఎటువంటి విషాదక మైన కాలక్షేపం" తన స్వార్థంకోసం తను ః ్యని మోసగిస్తున్నాడా? మోసమా? మో: మేం వుంది? మోసం కాదా! అంతరాత్మ నవి ంది. ధర్మరాజు చేసిన మోసంలాంటిదే.

* *

రెండు నెలలు గడిచాయి. మొ లా వున్నాదే బొత్తిగా. సరసు, లక్ష్మి ఽ అభి ప్రాయానికి దగ్గరగా వచ్చారు. 'ఇక క ంతే గాని లాభం లేదు' పరంధామయ్య, ః యం బయ్యాలు రిహార్సల్సు వేసుకొంటున రు. పార్వతమ్మ, కామాక్షమ్మ వెంక ణ మూర్తికి ముడుపులు కట్టారు. ఇవన్నీ ః రికి తెలియకుండా ఒకరు. ఆ రోజు ఆదివ ం. పరంధామయ్యగారు కాఫీ సేవించి, ప్రకా న్ని యెలా కదపాలా, ఎలా కదిపితే బాగుం ందీ అనే ఆలోచనకి తుది మెరుగులు దిద్దుక ుటు న్నారు. కామాక్షమ్మ ప్రయత్నా లెంతవ కూ వచ్చాయో తెలుసుకుందామన్నట్టుగా ః ర్వ తమ్మ వచ్చింది "వదినా మొన్న మీ ః ్రన కాఫీపొడి ఇదిగోనమ్మా!" అంటూ.

పొద్దున్నే ఆవిడ రాకకి ఆశ్చర డి, "ఇంత పొద్దున్నే పట్టుకొచ్చి యిచ్చేయా ?" అంది కామాక్షమ్మ.

అంతలో మేడమెట్లు దిగుతూ ప్ర: ం కనిపించాడు.

"ఏవిటిబాబూ పొద్దున్నే బయల రే వెక్కడికి?"


ఆప్యాయంగా ప్రశ్నించారు ఇద్దరు ు. తల వంచుకొని, మెల్లిగా అన్నాడు. "పర ధా మయ్యగారితో మాట్లాడాలని"

"రా! రా!" పరంధామయ్యగారు ట్ల దగ్గర కొచ్చి అతి మర్యాదగా లోపలికి సి కెళ్లాడు. పార్వతమ్మకి కుతూహలం గి పోయింది. 'వెళ్ళనమ్మా' అని నోటితో ప్ప లేకపోతోంది కామాక్షమ్మ.

"రా! వినండి పోయావేం? పొద్ద న్నే వచ్చావ్? వంటపని లేదూ?"

"ఆదివారమేకదూ! నెమ్మదిగా చేస్ లే. పిల్ల వుందిగా. అది వంటంతా బాగా చే ం దిలే. వాళ్ళ నాన్నకి దాని వంటంటే ః హా యిష్టం" చెప్తూ కామాక్షమ్మ వెనకాలే వెళ ది వంటింట్లోకి ముందు గదిలో కూర్చు ్న ప్రకాశాన్ని చూస్తూ.

"ఆ! ఏవిటోయ్ సంగతి? నేనే నీ ః ర కొద్దామనుకుంటున్నాను" వంటింట్లో నా ః గు చెవులు ఇటే అప్పగించబడ్డాయి.




"మరేం లేదండీ...క్షమించాలి మీకిబ్బంది గాని అయితే....నేను....నేను .. గది ఖాళీ చేస్తున్నాను."

"ఏం....ఏం .... అదేమిటి? నీ కిక్కడ అసౌకర్యం ఏవయినా...." మాట పెగలటం కష్టంగా వుంది పరంధామయ్యకి.

"అబ్బెబ్బె! అదేం లేదు" అని ఆగి.... "ఎలాగూ ఓ నెల గడిచాకా మా ఆవిడ్ని తీసుకొచ్చి కాపురం పెట్టాలి. ఓ రెండు గదుల పోర్షన్ కోసం వెతుకుతున్నాను. ఈ నెలా... మా స్నే...."

"మీ ఆవిడా? నీ...నీ...నీకు పె...పెళ్ళి."

"అవున్సార్! మూడు నెల్ల పుతోంది పెళ్ళయి."

"ఎందు కబద్ధం చెప్పావ్?" పరంధామయ్యగారు నిగ్రహం కోల్పోయి అరిచారు.

"అబద్ధమా? నేనబద్ధం చెప్పలేదుసార్. అసలు మీరు నాకు పెళ్ళయిందా అని అడగ లేదే!"

"ఆ! ..." అవునవును. ఇంతకాలం పెళ్ళికాని కుర్రవాళ్ళే అద్దెకొచ్చారు. రూమ్ కావాలంటే....పెళ్ళయిందని తను అనుకోలేదు. కాని....కాని....మరి.

"అయితే నేచేసిన తప్పు ఒకటే సార్! అవసరార్థం చేశాను. మూణ్నెల్లుండి ఖాళీ చేస్తానంటే మీరు గదివ్వరని రంగారావు చెప్పాడు. మళ్ళీ టెనెంట్‌కోసం వెతుక్కోడం కష్టమని మీరు కనీసం ఏడాదిపాటు వుండేవాళ్ళకే యిస్తానన్న రూలు పెట్టేరట. నాకు హోటల్లో వుండడం యిష్టంలేదు. అందువల్ల మీరు ఇప్పుడప్పుడే ట్రాన్సఫర్లుండవుగా అంటే వుండవని చెప్పాను. 'కొన్నాళ్ళపాటు వుంటావన్న మాట' అంటే సరే అని తలూపాను. ఈ రెండు నెలలూ, ఇంత సౌకర్యంగా, విడిగావున్న రూముని వదులుకోలేక మీకు చెప్పలేదు."

"మొదటే చెప్పుంటే...."

"మొదట చెప్తే మూణ్నెల్లకోసం రూం ఇవ్వరుగదండీ?"

"పెళ్ళాన్ని అప్పుడే తెచ్చుకోలేక పోయావూ?"

"పెళ్ళంటే ఆయింది కాని మరో ముచ్చట తీరలేదండీ! పెళ్ళయిన మూడు నెలలదాకా మంచి ముహూర్తాలు లేవుట. మధ్యలో ఆషాఢం ఒకటి అడ్డొచ్చింది. దాంతో...."

ఉసూరుమని వెనక్కి వాలేడు పరంధామయ్యగారు. ప్రకాశంకోసం కలిపిన కాఫీని తనే తాగేసింది కామాక్షమ్మ. ఆవిడిచ్చిన అర గ్లాసు కాఫీ ఒక్క గుటకలో మింగి, "వస్తా కామాక్షొదినా" అంటూ విసురుగా వీధి గదిలో కొచ్చి, క్షణం ప్రకాశం ముఖంలోకి చురచుర చూసింది పార్వతమ్మ.

ఆ తర్వాత కొంగు దులిపి నడుమున దోపి, వెళ్తూ వెళ్తూ...."కుర్రింగ మరో గది కట్టించి లక్షణంగా కుటుంబాలకి అద్దికియ్యం డన్న గారూ" అంటూ సాగదీసింది.